## 2. నీవే నా ఆశ జ్యోతివి

ప: నీవే నా ఆశ జ్యోతివి - నీ వెలుగునై ప్రకాశించెదను
నీ కృపను నాకియ్యుమా - నీ ఆత్మతో నన్ను నడుపుమా

1. నేను చీకటినై యుండగా
నీ ఆశ్చర్యమైన వెలుగులోని(2) పిలిచినా యేసయ్య (నన్ను)
రాజవంశములో యాజకునిగా-నిన్ను సేవించుటకు (2)
పరిశుద్ధ జనముగా చేసితివా (2)

2. నేను బలహీనుడనైయుండగా
నీ పరిశుద్ధాత్మను నాకిచ్చితివి నన్న బలవరచిన నా యేసయ్య
నీ రాజ్యమునకు నశించే వారిని సంపాదించుటకు
పరిశుద్ధ సేవను యిచ్చితివా (2)

3. నేను త్రోవ తప్పియుండగా
నీవే మార్గమై నాకై వచ్చితివా నన్న నడిపించిన నా యేసయ్య
పరలోకమునకు చేర్చుటకు - నన్ను బలపర్చుటకు
పరిశుద్ధ తైలముతో నింపితివా

## 3. సుందర రక్షకుడా

ప. : సుందర రక్షకుడా సుగుణాల సాగరుడా
స్తుతులందు కొనుమా నీ దీవెనలియుమా

అ.ప. : హల్లెలూయా....హల్లెలూయా....హల్లెలూయా....

1. నీవులేని నా జీవితం నీరులేని ఏడారి
నీ వున్న నా జీవితం జీవజల ఊటయేగా
మనసార నిన్ను స్తుతించెద నా యేసునాధుడ

2. నీవులేని నా జీవితం పాపాంధకారమేగా
నీవున్న నా జీవితం జీవపు వెలుగుయేగా
మనసార నిన్ను స్తుతించెద నా యేసునాధుడా

3. నీవులేని విశ్వాసము ఇల మృతమైనదియేగా
నీవున్న నా భక్తి ముక్తికి సోపానమే(గా)
మనసార నిన్ను స్తుతించెద నా యేసునాధుడా

4. నీ ఆత్మలేని నా బ్రతుకు దినం దినం ఒటమేగా
నీ ఆత్మ ఉన్న నా బ్రతుకు ఆత్మ ఫలమేగా ॥నీ॥

## 4. హల్లెలూయాని

ప: హల్లెలూయని పాడరే దేవాధి దేవునికి
హల్లెలూయని కీర్తించరే క్రీస్తు యేసునికి

అ.ప. : హోసన్న హోసన్న హల్లెలూయా

1. భూమ్యాకాశములను చేసిన దేవుని స్తుతించెదము
మనుష్యులకు తన మహిమతో
నింపిన యేసు దేవుని స్తుతించెదము

2. ఇశ్రాయేలీయును అరణ్యయాత్రలో నడిపినవాడా
మన్నాతో వారిని పోషించిన
యెహోవా దేవుని స్తుతించెదము

3. పర్వతములు తొలగినను తన కృప మనలను విడువదు
పరిశుద్ధాత్మతో మనలనను నింపిన
క్రీస్తు దేవుని స్తుతించెదము

## 5. మంచి కాపరి

ప: మంచి కాపరి నా ప్రభు యేసే
గొప్ప కాపరి నా నాథుడేసు
ప్రధాన కాపరి నా ప్రియుడేసే

అ.ప. : ఓ ప్రభువా నీవే నా మంచి కాపరి
ఓ ప్రభువా నీవే నా గొప్ప కాపరి
ఓ ప్రభువా నీవే నా ప్రధాన కాపరి

1. నన్ను ద్వేషించే ఈ లోకములో ప్రేమను చూపితివి
నన్ను కృంగదీసే ఈ లోకములో కరుణను కురిపించితివి

2. గాఢంధకారపు లోయలలో నాతో నడిచితివి
గాయములతో నేతల్లడిల్లగా స్వస్థ పరిచితివి

3. నన్ను రక్షించుటకై ఈ ధరకు దీనునిగా వచ్చితివి
నన్ను పరమునకు చేర్చుటకు సిలువలో మరణించితివి

## 6. మహోన్నతుడా నీ

ప: మహోన్నతుడా నీ చాటున నివసించెదను
సర్వశక్తుడా నీ నీడను విశ్రమించెదను

అ.ప. : యేసయ్య రెక్కల క్రింద మనకు ఆశ్రయము
ఆయన నీడలో మనకు ఆనందమే

1. వేటకాని ఉరిలో నుండి ఆయన నిన్ను విడిపించును
ఏ తెగులు రాకుండ తన రెక్కలతో కప్పను

2. వేయి మంది నీపై పడిన ఆయన నిన్ను దాచును
పది వేల మంది నీపై లేచిన ఆయనే వారిని అణచును

3. పాదములకు రాయి తగులకుండ -
ఆయన నిన్ను కాపాడును
మార్గములన్నిట కాచుటకు తన దూతలను పంపును

## 7. యెహోవా నా వెలుగైయున్నాడు

ప: యెహోవా నా వెలుగైయున్నాడు
యేసయ్య నా రక్షణయైయున్నాడు
పరిశుద్ధాత్ముడు నాకు శక్తియైయున్నాడు -
నేను ఎవరికి వెరతును (2)

అ.ప. : భయపడను దిగులు చెందను
నా ప్రభువు నాతో ఉండగా
(ఆహా) హల్లెలూయా

1. ఆపత్కాలమున తన పర్ణశాలలో నన్ను దాచును(2)
ఆశ్రయ దుర్గముపై ఆయన నన్ను ఎక్కించును

2. యెహోవా దేవుని యొద్ద నేనొక వరమడిగితిని(2)
యెహోవా ప్రసన్నతను చూచి ఆలయంలో ధ్యానించెదను

3. తల్లిదండ్రులు విడిచినను యెహోవా నన్ను చేరదీయును
సరాళ మార్గమున యెహోవా నన్ను నడిపించును

## 8. జీవజలనది

ప: జీవ జలనది సజీవ జలనిది
జీవాధిపతి యేసే ఆ జీవనది యేసే

1. పాపపు దాహముకై (సమరయ స్త్రీ) (2)
చెదిరి తిరిగియుండగా
జీవజలమును యిచ్చుటకై జీవాధిపతి వెళ్ళియుండగా
దాహము తీర్చబడెను దేవుని దీవెన పొందెను

2. మారాను పోలిన చేదైన స్థలములో (2)
నీ ప్రజలు యుండగా
మధుర జలములు యిచ్చుటకై జీవాధిపతి అచ్చటుండెను
దాహము తీర్చుకొనిరి దేవుని దీవెన పొందిరి

3. ఆత్మను పోలిన జీవ జలము (2)
పొందగ ప్రభుని వేడవా
జీవ జలమును యిచ్చుటకై జీవాధిపతి వేచియుండగా
దాహము తీర్చుకొనుము దేవుని దీవెన పొందుము

## 9. మరల నన్ను దర్శించవా

ప: మరల నన్ను దర్శించవా మహిమగల దేవా
పరిపూర్ణ మార్పుకై వేడుచున్నాను -
పరిశుద్ధ ఆత్మకై వేడుచున్నాను

అ.ప. : కరుణించుమా కృప చూపుమా
కలుషములను కడుగుమా - కలువరి నాధుడా (2)

1. దారితప్పిన దావీదును మరల దర్శించితివి
దేవుని హృదయాను సారిగా పూర్ణముగా మార్చితివి
పరిపూర్ణముగా మార్చితివి

2. యేసును ఎరగనని పేతురును మరల దర్శించితివి
ఆత్మతో నింపగా సంఘానికి మూల రాయీ ఆయెను

3. యేసు లేవలేదని వాదించిన తోమాను దర్శించితివి
అన్య జాతులను రక్షించుటకు ఇండియాకు నడిపించితివి

4. తార్సువాడైన సౌలును దమస్కన దర్శించితివి
అన్యులకు యేసయ్య వార్తను ధైర్యముగా బోధించెను (2)

MP3 - 3

## 10. ఆ సిలువలో

ప. ఆ సిలువలో ఆ ఘోర సిలువలో
నీకై కార్చెను యేసు తన రుధిర ధారలు

అప. ఏరులై పారుచుండే -
కరుణమయుని రుధిరధారలు
కలుషములు కడుగుకొనుమా కలువరి ధారలలో

1. నా పాప శిక్షను బాపుటకు సిలువలో నలుగగొట్టబడితివా
నీకు రక్షణ నిచ్చుటకు రక్తమును చిందించితివా ॥2॥
2. నా శాపరోగమును తీయుటకై సిలువలో గాయపర్చబడితివా
నాకు స్వస్థత నిచ్చుటకు కొరడ దెబ్బలు సహించితివా
3. నన్ను ధనవంతునిగా చేయుటకై సిలువలో -
దరిద్రునిగా మారితివా
నాకు దీవెన నిచ్చుటకు (హీనతి)హీనునిగా మరణించితివా

## 11. ప్రేమ ప్రియుడవు

ప. ప్రేమ ప్రియుడవు నీవు-పాడెద నిత్యము నేను
యేసయ్య నా యేసయ్య నా ప్రాణ ప్రియుడవయ్య

1. పాపిగా పుట్టిన నన్ను ప్రాణమిచ్చి ప్రేమించితివి
ప్రాయశ్చిత్తంచేసి పరిశుద్ధునిగా చేసితివి
యేసయ్య నా యేసయ్య నా ప్రాణ ప్రియుడవయ్య
2. చీకటి నుండి నన్ను వెలుగునకు పిలిచితివి
నా చింతలను బాపి నీ శాంతితో నన్ను నింపితివి
3. బంధుమిత్రుల కన్న మిన్నగా ప్రేమించితివి
నా భారములను తీర్చి నా సమీప బంధువైతివి
4. అన్నదమ్ముల కన్న ఆదరణతో ప్రేమించితివి
నా అక్కరలను తీర్చి అండగా (నుండి) అన్నియైతివి
5. తల్లిదండ్రుల కన్న నీ ఒడిలో నన్ను దాచితివి
తల్లివై గారావించ్చి తండ్రివలె పోషించితివి

## 12. కలువరి సిలువలో

ప. : కలువరి సిలువలో నాకై కార్చెను యేసు రక్తం
కలుషములు కడిగి నన్ను శుద్ధి చేసెను ॥2॥

అ.ప. : ప్రభు యేసు రక్తమే రక్షణ నిచ్చు రక్తం
ప్రభు క్రీస్తు రక్తమే స్వస్థత నిచ్చే రక్తం
ప్రభు యేసు రక్తమే శాంతినిచ్చే నిచ్చే రక్తం
ప్రభు క్రీస్తు రక్తమే ముక్తి నిచ్చే రక్తం

1. నేను చేసిన పాపముకై యేసు శిక్షణను పొందెను
ఆయన రక్తములో కడుగబడిన నాకు పరిశుద్ధతే కలిగెను
2. ఘోరపాపికై భారమైన యేసు సిలువను మోసెను
కొరడ దెబ్బలే చెళ్ళని చీల్చేనే కారెనే నిరుధిర ధారలు
3. వధకు సిద్ధమైన గొర్రెగా యేసు సిలువను మోసెను
ఊహకందదయ నీ గొప్పప్రేమ నన్ను రూపాంతరపర్చెను
4. అన్యాయముగా పిలాతు నీకు ఘోర తీర్పును ఇచ్చెను
ఇద్దరు దొంగల మధ్యలో హీనముగా -
నిన్ను సిలువకు కొట్టితిరా

## 13. లెక్కించ లేనయ్య

ప: లెక్కించ లేనయ్య నీ మేలులను
వేనోళ్ల కొనియాడెద నీ మహిమను

అ.ప.: హల్లెలూయా............. ఆమేన్

1. ఎన్నికలేని నాలో ఉన్న ప్రతి లోపమును చూచి
ఎనలేని నీ ప్రేమను చూపి నన్ను రక్షించినావు
2. గాఢాంధకారపు లోయలలో నేను సంచరించినను
నీ గాఢ ప్రేమను చూపి నన్ను ఆదరించినావు
3. నా కాళ్ళను లేడి కాళ్ళగాజేసి నన్ను బలపరచినావు
నీ ఆత్మను నాకిచ్చి - నన్ను స్థిరపరచినావు

## 14. ఏమని వివరించగలను

ప: ఏమని వివరించగలను నీ ప్రేమను యేసయ్య
ఏమని నే పాడగలను నీ కృపను యేసయ్య

అ.ప.: యేసయ్య నీ ప్రేమ ఎంతో గొప్పది
యేసయ్య నీ కృప ఎంతో గొప్పది ॥2॥

1. కలువరి యాగమునే -
లోక కళ్యాణముగా చేసినావు
సిలువలో నీ రక్తమునే -
పాప పరిహారముగా కార్చినావు ॥2॥
2. మధుర ప్రేమను ఇలా నాకిచ్చుటకు
మహిమను విడిచినావు
పాపిని రక్షించుటకు
భువికి అరుదెంచినావు ॥2॥

## 15. అర్పింతును నా జీవిత

అర్పింతును నా జీవితమును ఉన్నట్టుగా
నా యేసయ్యకే

1) పలువిధ శోధనలలో పడిన నన్ను
ప్రేమతో పిలిచి నన్ను బ్రోచితివి ॥2॥
నీ సిలువ రక్తములో -
నన్ను కడిగి రక్షించుము
2) ఈ లోక వాంఛలలో మునిగిన నన్ను
పైకి లేప అరుదెంచితివి
నీ కృపతో నన్ను దరిచేర్చ ఆదరించుము
3) పరిపూర్ణ సమర్పణ లేని నన్ను
నేడు వాక్యముతో దర్శించితివి
పరిశుద్ధాత్మతో నన్ను నింపి బలపరచుము

## 16. నడిపించుము ఈ జీవిత

నడిపించుము ఈ జీవిత యాత్రను యేసుస్వామి
గమ్యము చేర్చుము నా జీవిత నావను -
యేసుస్వామి నా యేసుస్వామి
హైలెస్స - హైలెస్సో - హైలో హైలెస్స

1) శోధన సుడిగాలులలో -
వేదన వడగాలులలో
నీవు నాతో ఉండగా -
దిగులు నాకు ఉండదు (3)
2) తుఫాను తరంగాలలో -
గలిబిలి సముద్రములో
నీవు నాతో ఉండగా -
భయము నాకు ఉండదు (3)
3) వ్యాధి రోగములతో - బాధల బడబాగ్నిలో
నీవు నాతో ఉండగా -
చింత నాకు ఉండదు (3)

## 17. ప్రభు యేసు నామం

ప : ప్రభు యేసు నామం - ఘనమైన నామము
ఆహా ఎంతో ఆనందం నాకెంతో సంతోషం

1. పాపిని విడిపించును - యేసుని నామం
పరిశుద్ధునిగా మార్చును -
యేసుని నామం ॥4॥
2. రోగిని బాగుచేయును - యేసుని నామం
ఆదరించి నడుపును -
యేసుని నామం ॥4॥
3. పరిశుద్ధాత్మను యిచ్చును - యేసుని నామం
బలపర్చి నడుపును -
యేసుని నామం ॥4॥
4. పరలోకము చేర్చును - యేసుని నామం
పరమానందం ఇచ్చును -
యేసుని నామం ॥4॥

## 18. ఆత్మ దైవమా

ప : ఆత్మ దైవమా నింపుము నీ ఆత్మతో
ఆరాధించెదము ఆపాద మస్తకముతో

అ.ప.: నీ శక్తితో నింపుము ఆత్మతో ఆరాధింతును

1. మొదటి యుగములో శిష్యులను నింపినట్లు
మమ్మును నింపుము - నీ ఆత్మాభిషేకంతో

2. స్తెఫను బలముతో వాక్యము చెప్పినట్లు
మమ్మును నింపుము - నీ ఆత్మాభిషేకంతో

3. ఫిలిప్ప ఆత్మతో కొనపోబడినట్లు
మమ్మును నింపుము - నీ ఆత్మాభిషేకంతో



## 19. యేసు నిన్ను పిలుచుచున్నాడు

యేసు నిన్ను పిలుచుచున్నాడు
ప్రాణదాతా నిన్ను పిలుచుచున్నాడు
రావా సిలువచెంతకు చేరవా యేసు చెంతకు

1) పాప భారముతో కృంగియున్నావా
నేరస్థాపనతో నలిగియున్నావా

2) శ్రమల సముద్రంలో మునిగియున్నవా
కష్టనష్టములతో కరిగియున్నావా

3) రోగ బాధలతో పగిలియున్నవా
చితికి చింతలతో చెదరియున్నావా



## 20. ఆరాధన దైవారాధన

ప : ఆరాధన దైవారాధన త్రియేక దైవమా ఆరాధన

అ.ప. : తండ్రి దేవ ఆరాధన
యేసు దేవ ఆరాధన (2)
ఆత్మ దేవ ఆరాధన
యుగముల వరకు ఘన ఆరాధన -
మహిమారాధన

1. ప్రేమజ్యోతివి నీవు - నన్ను వెలిగించావు
సిలువలో రక్తం కార్చి - నన్ను రక్షించావు

2. పరిశుద్ధుడవు నీవు - పరమాత్మరూపుడవు
పరిశుద్ధాత్మను ఇచ్చి - నన్ను బలపర్చావు

3. వేల్పులలో నీకు - సమమైన వారేవరు
మహనీయుడా నిన్ను - ఏమని వివరింతు

## 21. మహిమ ఘనతకు

ప. : మహిమ ఘనతకు అర్హుడా
నిన్నే ఆరాధించెద (ను)
అందుకో ఈ స్తుతులు దీవించుమా
ఆశీర్వదించుమా

అ.ప. : ఆరాధన స్తుతి ఆరాధన త్రియేక -
దైవమా ఆరాధన

1. అద్వితీయ దేవుడా ఆది సంభూతుడా
ఆరాధ్య దైవమా ఆశీర్వాదపు దాత
2. ఆశ్చర్యకరుడా ఆలోచనకర్త
బలమైన దేవుడా నిత్య సమాధానకర్త
3. ఆశ్రయ దుర్గమా మా (ఆదరించే దేవుడా)
ఆదరణకర్త
అల్ఫా ఓ మేగయు ఆది అంతముల్ నీవు
4. మహిమగల దేవుడా మంగళము నీకే
మార్పును పొందెదను
మహిమలో నీతో ఉందును

## 22. కొండల తట్టు

ప: కొండల తట్టు కన్ను లెత్తుచున్నాను
నా కొండవైన యేసయ్య
నీకై ఎదురు చూచుచున్నాను

అ.ప.: యేసయ్య.................(4)

1. సర్వ సృష్టిని చేసినవాడు
ఎలోహిమ్ దేవుడే ॥2॥
నాకు సహాయం చేయువాడు -
నన్ను బలపరచువాడు॥2॥
2. ఇశ్రాయేలును పోషించువాడు
ఎల్‌షదాయి దేవుడే
నా పాదములు జారకుండ -
నన్ను నడిపించువాడు ॥2॥
3. పగలు ఎండ తగులకుండ
షేకినాలో దాచువాడు
రాత్రి చీకటిలో అభయము తానై -
అగ్నిస్థంబమై దాచువాడు ॥2॥

## 23. ఈ జీవిత సాగరమును

ప. : ఈ జీవిత సాగరమును ఈద లేకున్నాను ॥2॥
దయాసాగరుడా అద్దరికి నన్ను చేర్చుమా

1. ఇహ లోక బాధలు నన్ను చుట్టిముంచగా ॥2॥
నా ప్రాణము తల్లడిల్లి నీకు మొఱ్ఱపెట్టుచుండగా
దయతో (నీ) గమ్యం చేర్చుమా ॥2॥
2. మారావలె మనుష్యులు చేదు నిచ్చుచుండగా
నా మనస్సు మోడుబారి నీ సన్నిధిలోయుండగా
నీ మహిమతో నన్ను నింపుమా
మధురముగా నన్ను చేయుమా
3. అలలతో కొట్టబడిన నావలో నేనుండగా
భయం బెదురు దిగులు వణుకుతోను
సొమ్మసిల్లియుండగా
అభయమిచ్చి అద్దరి చేర్చుమా ॥2॥
నీ ఆదరనిచ్చి దీవించుమా

## 24. యేసే సత్యదేవుడు

ప : యేసే సత్యదేవుడు ఆ...ఆ...
యేసు నిత్యదేవుడు ఆ...ఆ...
రాజుల రాజు ప్రభువుల ప్రభువు ॥2॥
హల్లెలూయా... ఆమేన్ హల్లెలూయా....

చ : పాపభారంతో కృంగియుంటివా
పగిలిన హృదయంతో కృషించి నలిగితివా
యేసును వేడినచో రక్షించబడుదువు
హల్లెలూయా... ఆమేన్ హల్లెలూయా....

చ : తీరని రోగాలతో నలిగియుంటివా
తొలగని బాధలతో తరమబడితివా
యేసును వేడినచో స్వస్థత పొందుదువు
హల్లెలూయా... ఆమేన్ హల్లెలూయా....

చ : దారుణ హింసలతో దరిచేరుకుంటివా
దొరకని జయములతో దుఃఖించుచుంటివా
యేసును వేడినచో గమ్యము చేరెదవు
హల్లెలూయా... ఆమేన్ హల్లెలూయా....

## 25. మొరలాలించే

ప: మొరలాలించే మహిమోన్నతుడా
మదిని నెమ్మది నిచ్చే మహాఘనుడా ! ॥2॥
మమ్మును కరుణించవా నీ సన్నిధికి వచ్చితిమయ్యా

అ.ప.: కరుణగల యేసయ్య మా యేసయ్య
కరుణతో నింపుమయ్య నజరేయుడా

1. బ్రతుకు బహు భారముగా ఉన్నది
బాధలు బహుగా కృంగ చేయుచున్నవి ॥2॥
బలముకై నీ సన్నిధికి వచ్చితినయ్య -
ఆశ తీర్చుమా యేసయ్య
2. బంధు స్నేహితులు నాకుండగా
ఎన్నో మారులు ఒంటరినై ఏడ్చితిని
నెమ్మదికై నీ సన్నిధికి వచ్చితినయ్య -
ఆదరించుమా యేసయ్య
3. కటకట కరువు కష్టములు
కంటికి కునుకు కరువగుచున్నది
కరుణకై నీ సన్నిధికి వచ్చితినయ్య -
కనికరించుమా యేసయ్య

## 26. నిద్రించే ఓ మానవా

ప: నిద్రించే ఓ మానవా మేలుకొనుమా
నిందలచే కృంగినచో పైకి లేవుమా
అ.ప. : యేసు వెలుగు నీపై ప్రకాశించును లెమ్ము
సోదరా (2) లేలెమ్ము సోదరి

1. యెజెబెలు బెదించగా పారిపోయే ఏలియా
బదరి చెట్టుక్రిందమరణాపేక్షతో దిగులుతో చింతతో ఉండగా
నీ దూతను పంపి బలపర్చి హోరెబుకు నడిపితివా

2. నీనెవెకు వెళ్ళక - తర్షీకు పారిపోయే యోనా
ఓడ అడుగు భాగములో నిద్రించగా గొప్ప తుఫాను లేవగా
చేప కడుపులో నీవు భద్రపర్చి నీవెనెకు పంపితివా

3. న్యాయాధిపతియైన సమ్సోను దెలీలాను మోహించగా
ఆమె ఓడిలో అవిధేయుడై నిద్రించగా -
ఆత్మ ఎడబాసెనుగా
పశ్చాత్తాపముతో నిన్ను వేడగా బలపర్చి జయమిచ్చితివా

## 27. రక్షణ ఆనందం ప్రభు

రక్షణ ఆనందం ప్రభు యేసు ఇచ్చిన కృపాదానం
పాడి ప్రభువును స్తుతించెదన్ ఇదీ మహాశ్చర్యం
హల్లెలుయా స్తుతి ఆరాధన ప్రభు యేసుకే ఘన ఆరాధన

1. ఈ లోక పాపములో మునిగి మేముండగా
ఐశ్వర్య మహిమలు విడచి మాకై అరుదెంచగా
సిలువయాగం మాకైచేసి రక్షణ నొసగితివి
హల్లెలుయా స్తుతి ఆరాధన ప్రభు యేసుకే ఘన ఆరాధన

2. పలువిధ రోగాలతో పగిలిమేముండగా
పలుగాయములు మాకై పొంది స్వస్థత నివ్వగా
సిలువయాగం మాకైచేసి రక్షణ నొసగితివి
హల్లెలుయా స్తుతి ఆరాధన ప్రభు యేసుకే ఘన ఆరాధన

3. శోధన శ్రమల సంద్రములో మునిగి మేముండగా
శాప సిలువ మాకైమోసి స్వస్థత నివ్వగా
సిలువయాగం మాకైచేసి రక్షణ నొసగితివి
హల్లెలుయా స్తుతి ఆరాధన ప్రభు యేసుకే ఘన ఆరాధన

## 28. ప్రార్థించుమంటివి

ప్రార్థించుమంటివి ప్రభువా విసుకక ప్రార్థించు మంటివి
శోధనలలో వేదనలలో యుక్తమైన ప్రార్థన నేర్పుమయ్య॥2॥

1.ఎలియా ప్రార్థించగా అగ్ని బలిపీఠంపైకి దిగివచ్చేను॥2॥
అట్టి ప్రార్థన మాకు నేర్పుమయ్య ॥2॥
పరిశుద్ధాత్మ అగ్నిని కురిపించుమయ్య॥2॥

2.ఎలిషా ప్రార్థించగా
ఎరికో నీళ్ళను మధురముగా మార్చినావు
అట్టి ప్రార్థన మాకు నేర్పుమయ్య ॥2॥
మా దేశ ప్రజలను మార్చుమయ్య ॥2॥

3.హిజ్కియా ప్రార్థించగా
మరణకరమైన రోగమును ముట్టితివి
అట్టి ప్రార్థన మాకు నేర్పుమయ్య ॥2॥
మా రోగములను బాగుచేయుమయ్య ॥2॥

4.ఆసా ప్రార్థించగా వేలాది శత్రువులను ఓడించినావు
అట్టి ప్రార్థన మాకు నేర్పుమయ్య ॥2॥
వేలాది దుష్టాత్మలను బంధించుమయ్య ॥2॥

## 29. కృపామయుడా

కృపామయుడా కలువరి నాథుడా -
నజరేయుడా నా యేసయ్య
హల్లెలూయా...హల్లెలూయా...హల్లెలూయా...హల్లెలూయా...

1. మట్టి నుండి చేసావు మానవునిగా ॥2॥
మహిమతో నింపి మహామహునిగా ॥2॥
నీ అద్భుత సృష్టినై స్తుతియించుచున్నాను
ఆరాధించు చున్నాను

2. పరిశుద్ధాత్మ బలమునివ్వగా
అభిషేక తైలమును నాపై పోయగా
నీ శక్తి బలములతో స్తుతించుచున్నాను
ఆరాధించు చున్నాను

3. పాపాంధకారములో చెడియుండగా
అరుణోదయ కిరణాలు నాపై పడగా
నీ రక్షణ ఆనందంతో స్తుతించుచున్నాను
ఆరాధించు చున్నాను

4. ఇరుకు ఇక్కట్లలో పడియుండగా
నీచేతి కరుణతో దాచియుండగా
నీ సంరక్షణకై స్తుతించుచున్నాను ఆనందించెదను
ఆరాధించు చున్నాను

## 30. తండ్రి కుమార

తండ్రి కుమార పరిశుద్ధాత్ముడా
త్రియేక దైవమా ఆరాధించెద ॥2॥
హల్లెలూయా స్తుతి మహిమలు నీకే చెల్లించెద ॥2॥

1. నీ నోటి పలుకుతో ఈ సృష్టిని చేసావు
నీ చేతి పనులతో మానవుని నిర్మించావు
అందుకే దేవా ఈ ఆరాధన
ఆరాధన స్తుతి ఆరాధన ॥ఆరాధన॥

2. పాడైన మానవులను పారవేయలేదు నీవు
పాపములు పోవ రక్తమును చిందించావు
అందుకే దేవా ఈ ఆరాధన
ఆరాధన స్తుతి ఆరాధన ॥ఆరాధన॥

3. పరమున మమ్ముకొనిపోవ రానైయున్నావు
పరిశుద్ధాత్మను ఇచ్చి సిద్దపరిచావు
అందుకే దేవా ఈ ఆరాధన
ఆరాధన స్తుతి ఆరాధన ॥ఆరాధన॥

## 31. సీయోను జనులారా

సీయోను జనులారా పరలోక వాసులారా
జయగీతమెత్తి పాడుడి దేవదేవుని స్తుతించుడి ॥2॥
హల్లెలూయా హల్లెలూయా
హల్లెలూయా హల్లెలూయా

1.నీ ప్రజలు దాటిరి ఎర్రసముద్రమును
శత్రు సైన్యములు -
ఆ సంద్రములో మునిగిరి ॥హల్లె॥

2.పగటి మేఘ స్తంభములో ఉండి -
వారిని నడిపించి
రాత్రి అగ్ని స్తంభములో వారిని కాచితివి

3.మారా నీళ్ళను మధురముగా మార్చితివి
మన్నాను కురిపించి ఆకలి తీర్చితివి

4.కన్నీటి లోయలో కృపను చూపించితివి
కనాను దేశముకు కన్యకగా చేసితివి

## 32. గొఱ్ఱెపిల్ల వివాహ

ప: గొఱ్ఱెపిల్ల వివాహ సమయం ఆసన్నమాయె
సంఘమా మేల్కొనుమా సిద్ధపడి సందించుమా

1. సిలువలో యేసు వడికెను నీకై రక్షణ వస్త్రమును
మలిన వస్త్రము తీసివేసి -
మారుమనస్సు రక్షణ పొందుమా

2. దేవుని వాక్యముతో నిత్యం ఉదక స్నానం చేయుమా
పరిశుద్ధతను నీతి క్రియలను -
పెండ్లి వస్త్రములుగా ధరించుకొనుమా

3. బుద్ధిగల కన్యకలవలె సిద్దెలను తైలముతో -
నింపుకొనుమా
పరిశుద్ధాత్మను పొంది సిద్ధపడి అందరిని -
సిద్ధపర్చుమా

## 33. యేసు రాజా రాజుల రాజా

ప : యేసు రాజా రాజుల రాజా ॥2॥
రాజ్యమేల రానైయున్నావా ఆ...ఆ...
రాజ్యమేల రానైయున్నావా...॥యేసురాజా॥

చ : మేఘాల మీద రానైయున్నావు ॥2॥
మేఘాలపై ఆ...ఆ...
మేఘాలపై మమ్ముకొనిపోనున్నావు
మమ్ముకొనిపోనున్నావు ॥3॥
రాజ్యమేల రానైయున్నావా ఆ...ఆ... ॥2॥
॥యేసు రాజా॥

చ : మహిమతో భూవికి రానైయున్నావు॥2॥
మహిమ లోనికి ఆ...ఆ...
మహిమలోనికి మమ్ముకొనిపోనున్నావు
మమ్ముకొనిపోనున్నావు ॥3॥